
బెల్లంపల్లికి బాసర అగ్రిసెజ్



బాసర వద్ద శ్రీరాంసాగర్ ప్రాజెక్టు బ్యాక్ వాటర్‌తో నిండిన సెజ్ కోసం సేకరించిన భూములు (ఫైల్)

- మంచిర్యాల జిల్లా బెల్లంపల్లికి తరలిపోయిన బాసర 'అగ్రి' సెజ్
- జిల్లాలో 600 ఎకరాల గుర్తింపు
- వర్షాకాలంలో నీట మునిగిన భూమి
- ఎస్సారెస్పీ బ్యాక్ వాటర్ కారణంతో వెనకడుగు
- మరోచోట భూములు గుర్తించడంలో విఫలం
- ఇప్పటికీ అవకాశం చేజారలేదంటున్న నిపుణులు

నిర్మల్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి) : బాసరలో వ్యవసాయ ఆధారిత ఉత్పత్తి పరిశ్రమల స్పెషల్ ఎకనామిక్ జోన్ (అగ్రి సెజ్) ఏర్పాటు ఇక ఆగినట్లే. గత సర్కారు తీసుకున్న తప్పుడు నిర్ణయాలతో భారీ ప్రాజెక్టు బెల్లంపెల్లికి తరలిపోయింది. నిర్మల్ జిల్లా బాసరకు మంజూరు అయిన అగ్రి సెజ్ అప్పటి అధికారుల ఆనాలోచిత చర్యలతో వ్యవసాయ ఉత్పత్తుల పరిశ్రమలు రైతుకు దూరం చేసింది. అగ్రిసెజ్ ప్రాజెక్టు అందుబాటులోకి వచ్చి ఉంటే జిల్లా రైతాంగానికి అనేక లాభాలు సమకూరి ఉండేవి.

ముందు బాసరలో ఏర్పాటుకు నిర్ణయం

నిర్మల్ జిల్లా అత్యధికంగా వ్యవసాయ పంటలకు ప్రసిద్ధి. నిజామాబాద్ జిల్లాను ఆనుకొని ఉండే జిల్లాలో రైతుల భిన్న రకాల పంటలు సాగుచేస్తున్నారు. గోదావరి పరివాహక ప్రాంతం ఎక్కువగా ఉండడంతో పాటు ఈ జిల్లాలో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు, స్వర్ణప్రాజెక్టు, కడెం ప్రాజెక్టు, గడ్డెన్నవాగు ప్రాజెక్టు సహా వందలాది చెరువుల కింద పంటలు సాగు చేస్తారు. వరిపంటతో సహా మొక్కజొన్న, పసుపు, పత్తి, తదితర వాణిజ్య పంటలతో పాటు పప్పుధాన్యాలు ఇలా అనేక పంటలు సాగు చేస్తారు. దీన్ని గుర్తించిన అప్పటి ప్రభుత్వం నిర్మల్ జిల్లా బాసర వద్ద అగ్రిసెజ్ ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకుంది. బాసరలో ఏర్పాటు చేయడం వల్ల నిర్మల్ జిల్లాతో పాటు పక్కనే ఉన్న నిజామాబాద్ జిల్లా రైతులకు అందుబాటులోకి వస్తుందన్న ఆలోచనతో సెజ్ ఏర్పాటు నిర్ణయం తీసుకున్నారు. దీంతో బాసరలో ఈ ప్రాజెక్టు ఏర్పాటు అవుతుందని రైతులు ఆశించారు. వ్యవసాయ ఆధారిత ఉత్పత్తులకు సంబంధించి అనేక పరిశ్రమలు వస్తే ఒక వైపు రైతులకు మంచి లాభాలు రావడంతో పాటు అనేక మందికి వివిధ రకాల ఉపాధి లభిస్తుందన్న దిశగా ఆశలు పెరిగాయి.

శ్రీరాంసాగర్ బ్యాక్‌వాటర్ భూముల్లో సెజ్ స్థలాల గుర్తింపు తప్పు

నిర్మల్ జిల్లా బాసరలో అగ్రిసెజ్ ఏర్పాటు చేయడం కోసం ప్రభుత్వం ఆదేశంతో అప్పటి జిల్లా యంత్రాంగం 600 ఎకరాలను సేకరించింది. తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ సహకారంతో ఈ భూములను గుర్తించారు. ప్రభుత్వ ఆధీనంలో ఉన్న భూములు రావడంతో భూసేకరణ సులువుగా జరిగిపోయింది. అయితే గోదావరి నదిపై నిర్మించిన శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నిర్మాణ సమయంలో రైతుల నుంచి సేకరించిన భూములు బ్యాక్‌వాటర్ కోసం సేకరించారు. అయితే ప్రాజెక్టు గరిష్ట నీటి మొత్తానికి చేరిన సమయంలో కూడా ముంపునకు గురికాని 600 ఎకరాలను పరిశ్రమల కోసం అధికారులు ఖరారు చేశారు. పలు పరిశ్రమలను ఏర్పాటు చేసేందుకు పారిశ్రామిక వేత్తలు, వ్యవసాయ వేత్తలు ఆసక్తి చూపారు. అయితే ఈ భూములను గుర్తించిన రెండు సంవత్సరాలు వరుసగా భారీ మొత్తంలో వరదలు వచ్చాయి. ఈ భూముల్లోకి సైతం వరదనీరు వచ్చి చేరింది. దీంతో ఇక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేస్తే నష్టమే తప్ప తమకేమీ లాభం జరగదన్న అభిప్రాయానికి పరిశ్రమల నిర్వహకులు వచ్చినట్లు సమాచారం. దీంతో బాసరలో అగ్రిసెజ్ ఏర్పాటుకు అడ్డంకులు తలెత్తాయి. బ్యాక్‌వాటర్ భూములు కాకుండా మరో చోట భూసేకరణ చేసి ఉంటే నిర్మల్ జిల్లాలో వ్యవసాయ ఆధారిత ఉత్పత్తుల పరిశ్రమలు అందుబాటులోకి వచ్చి ఉండేవన్న అభిప్రాయాలు రైతుల్లో వ్యక్తమవుతున్నాయి.

బెల్లంపల్లికి తరలింపు

బాసరలో ఏర్పాటు చేయాల్సిన అగ్రిసెజ్ మంచిర్యాల జిల్లాలోని బెల్లంపల్లికి మార్చారు. అక్కడ వ్యవసాయ ఉత్పత్తుల ఆధారిత పరిశ్రమల ఏర్పాటుకు భూసేకరణ కోసం చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు అందాయి. అయితే బెల్లంపల్లిలో ఇంత వరకు భూసేకరణ జరగలేదు. వాస్తవానికి మంచిర్యాల జిల్లా అంతా పారిశ్రామిక ప్రాంతమే. వ్యవసాయ భూములు ఉన్నప్పటికీ భారీ మొత్తంలో ఆ జిల్లాలో వ్యవసాయం తక్కువగానే ఉంటుంది. భిన్న రకాల పంటలు పండించడం కూడా తక్కువే. బొగ్గు, సిరామిక్, సిమెంట్ సహా వివిధ రకాల పారిశ్రామిక ఉత్పత్తులు జరిగే ప్రాంతంలో వ్యవసాయ ఆధారిత ఉత్పత్తులకు సంబంధించిన పరిశ్రమలను ఏర్పాటు చేస్తే రైతులకు ప్రయోజనం అంతంతమాత్రంగానే ఉంటుందని అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, అధికార యంత్రాంగం ప్రభుత్వానికి అగ్రిసెజ్ ఏర్పాటుకు సంబంధించి ప్రాజెక్టు రిపోర్టు అందజేస్తే ఖచ్చితంగా పరిశ్రమలు వచ్చే అవకాశం ఉంది.

శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ఇదే



ఎలుగుబంటి దాడిలో ఒకరికి గాయాలు



ఎలుగుబంటి దాడిలో గాయపడిన సోనేరావును పరామర్శిస్తున్న ఎఫ్ఆర్‌వో

ఖానాపూర్, సెప్టెంబరు 26 : ఎలుగుబంటి దాడి చేయడంతో ఒకరికి తీవ్ర గాయాలైన ఘటన మండలంలోని సత్తెనపల్లి అడవుల్లో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే ఖానాపూర్ ఎఫ్ఆర్‌వో కిరణ్ కుమార్ తెలిపిన కథనం ప్రకారం... అడవి సారంగాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని జిల్లేడు కుంట గ్రామానికి చెందిన సోనేరావు అనే వ్యక్తి గురువారం తప్పిపోయిన ఆవును వెతికేందుకు గ్రామానికి చెందిన భీమ్‌రావు, అమృతరావులతో కలిసి అడవిలోకి వెళ్లాడు. భీమ్‌రావు, అమృతరావు ఇద్దరు ఓవైపు వెళ్లగా సోనేరావు మరోవైపు వెళ్లాడు. సోనేరావు ఆవును వెతుక్కుంటూ అడవిలోకి వెళ్లడంతో ఎదురుగా పిల్లలతో వస్తున్న ఎలుగుబంటిని గమనించకపోవడంతో ఒక్కసారిగా ఎలుగు బంటి సోనేరావుపై దాడి చేసింది. ఎలుగుబంటి దాడి చేయడంతో సోనేరావు కేకలు వేయడంతో అది అక్కడి నుండి పారిపోయింది. ఎలుగుబంటి దాడిలో గాయపడిన సోనేరావును స్థానికులు ఖానాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సోనేరావును ఖానాపూర్ ఎఫ్ఆర్‌వో కిరణ్ కుమార్, ఎఫ్ఎస్‌వో రవీందర్‌లు పరామర్శించారు. ఈ దాడిలో సోనేరావుకు ఎడమ చేయి మధ్యలో వేలికి గాయమైనట్లు వైద్యులు తెలిపారు. ఎలుగుబంటి దాడిలో గాయపడిన సోనేరావుకు ప్రభుత్వం నుంచి నష్ట పరిహారం అందేలా కృషి చేస్తామని ఎఫ్ఆర్‌వో తెలిపారు.

వరదల్లో పశువులను కోల్పోయిన

రైతాంగాన్ని ఆదుకుంటాం : ఎమ్మెల్యే



బాధిత రైతుకు చెక్కును అందచేస్తున్న ముథోల్ ఎమ్మెల్యే రాంరావ్‌పాటిల్

భైంసా, సెప్టెంబరు 26 : భారీ వర్షాల మూలంగా వచ్చిన వరదలతో పశువులను కోల్పోయిన బాధిత రైతాంగాన్ని ఆదుకుంటామని ముథోల్ ఎమ్మెల్యే రాంరావ్ పాటిల్ హామీ ఇచ్చారు. గురువారం భైంసా పశువుల ఆసుపత్రిలో వరదల మూలంగా పశువులను కోల్పోయిన రైతాంగానికి ప్రభుత్వం తరఫున మంజూరైన చెక్కులను పంపిణీ చేసిన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ప్రకృతి విపత్తులతో నియోజకవర్గ పరిధిలోని పలుప్రాంతాల రైతులు పశువులను కోల్పోయారని పేర్కొన్నారు. వారందరికీ ప్రభుత్వం తరఫున ఆదుకునే దిశగా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఇందులో భైంసా పశువైద్యాధికారి డా.విఠల్, మాజీ ఎంపీపీ అబ్దుల రజాక్, బీజేపీ భైంసా పట్టణ కమిటీ అధ్యక్షుడు మల్లేశ్వర్, ప్రతినిధులు సోలంకే భీంరావ్, సాంప్లే రమేష్, బోస్లే పండిత్‌రావ్ పాటిల్, గాలి రవి, రావుల పోశెట్టిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

● **ఆలయానికి పూజారి నియమాకం..** మండల పరిధిలోని చింతల్‌బోరి గ్రామంలో గల ప్రసిద్ధ రాజరాజేశ్వర ఆలయానికి పూజారి నియామకం జరిగింది. గ్రామానికి చెందిన జంగం మహేష్‌కుమార్‌ను దేవాదాయ,ధర్మదాయ శాఖ ఆధ్వర్యంలో ఆలయ పూజారిగా నియమితులయ్యారు. ఎమ్మెల్యే రాంరావ్ పాటిల్ సంబంధిత నియామకపు పత్రాన్ని పూజారికి అందించారు.

గోపా భవన నిర్మాణం పూర్తికి

నిధులు మంజూరు చేయిస్తా : శ్రీహరిరావు




డీసీసీ అధ్యక్షుడికి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

నిర్మల్, సెప్టెంబరు 26 : నిర్మల్ పట్టణంలో ఉన్న గౌడ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ (గోపా) భవన నిర్మాణం పూర్తికి నిధులు మంజూరు చేయిస్తానని డీసీసీ అధ్యక్షుడు శ్రీహరి రావు హామీ ఇచ్చారు. గురువారం సంఘం ప్రతినిధులు ఆయనను కలిసి వినతిపత్రం అందజేశారు. రూ.10 లక్షల నిధులు మంజూరు చేయాలని కోరగా, ఆయన వెంటనే మంజూరు చేసేందుకు హామీ ఇచ్చారు. సంఘం అధ్యక్షుడు రామాగౌడ్, ప్రతినిధులు పద్మనాభగౌడ్, అయ్యన్నగౌడ్, రామనాథగౌడ్, గణేష్‌గౌడ్, గజరాజ్‌గౌడ్, గంగాధర్‌గౌడ్, నారాయణ్‌గౌడ్ పాల్గొన్నారు.

దివ్యాంగులు అన్నింటా ముందుండాలి

కుంటాల, సెప్టెంబరు, 26: దివ్యాంగులు పట్టుదలతో ముందుకెళ్లి అన్ని రంగాల్లో ముందుండాలని ఎస్సై భాస్కరాచారి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని కుంటాల భవిత కేంద్రం, ప్రాథమిక పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఆయన మాట్లాడారు. హాస్టళ్లలో ఉండే విద్యార్థులు పరిశుభ్రత పాటించాలని, క్రమశిక్షణతో పట్టుదలతో చదివి తల్లిదండ్రులకు, పాఠశాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకరావాలన్నారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. అనంతరం భవిత కేంద్రంలో విద్యార్థులకు పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఇక్కడ చదివే పిల్లలు కృషి పట్టుదలతో ముందుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం పుష్పలత రాజ్‌కుమార్, తదితరులు ఉన్నారు.



కుంటాల భవిత కేంద్రంలో మాట్లాడుతున్న ఎస్సై భాస్కరాచారి

వృద్ధుల సంక్షేమానికి చర్యలు తీసుకుంటాం

● స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

నిర్మల్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి) : వయోవృద్ధుల సంక్షేమానికి చర్యలు తీసుకుంటామని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అన్నారు. గురువారం వయోవృద్ధుల వారోత్సవాల్లో భాగంగా పట్టణంలోని డవ్ వృద్ధాశ్రమాన్ని అదనపు కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా వృద్ధులకు పండ్లను పంపిణీ చేసి, వారి ఆరోగ్య సంరక్షణకు తీసుకుంటున్న చర్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. వయోవృద్ధుల సంరక్షణకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యం తదితర అంశాలపై పలు సూచనలు చేశారు. వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన వారికి అక్టోబరు ఒకటవ తేదీన అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా బహుమతులను అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ శాఖ సిబ్బంది అహ్మద్, విజయగౌరీ, మూర్తి, మధుసూదన్, రాము, తదితరులు పాల్గొన్నారు.



వృద్ధుల ఆరోగ్యం గురించి తెలుసుకుంటున్న అదనపు కలెక్టర్

శరన్నవరాత్రి మహోత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలి



మాజీ ఎమ్మెల్యే పాటిల్‌కు ఆహ్వానం అందచేస్తున్న బాసర ఆలయ ఈవో

భైంసా, సెప్టెంబరు 26 : వచ్చే నెల 3 నుంచి చదువుల తల్లి కొలువైన బాసర అమ్మవారి క్షేత్రంలో ప్రారంభమయ్యే శ్రీ శారదీయ శరన్నవ రాత్రి మహోత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని ముథోల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ, మాజీ ఎమ్మెల్యే బోస్లే నారాయణరావ్ పాటిల్ ఆలయ అధికారులకు సూచించారు. గురువారం బాసర ఆలయ ఈవో విజయరామరావ్ భైంసాలో మాజీ ఎమ్మెల్యే పాటిల్‌ను కలిసి మహోత్సవ ఆహ్వానపత్రికను అందచేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పాటిల్ ఆలయ అధికారులతో మాట్లాడుతూ మహోత్సవాలకు లోపాలకు తావులేకుండా ప్రణాళికబద్ధమైన ఏర్పాట్లు ఉండాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టను ఇనుమడింపచేసేలా భక్తులకు సౌకర్యాలు,వసతులు కల్పించాలని పేర్కొన్నారు.భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చే పరిస్థితులున్న దృష్ట్యా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు గాను పటిష్టవంతమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఇందులో ఆలయ అధికారులు, పండితులు ఉన్నారు.

విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరు మార్చొద్దు

● భైంసాలో బైక్ ర్యాలీ ● ఆర్‌డీవో కార్యాలయం ఎదుట ధర్నా



భైంసాలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న ఆర్యవైశ్య సంఘం శ్రేణులు



భైంసాలో ఆర్‌డీవో కోమల్‌రెడ్డికి వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

భైంసా, సెప్టెంబరు 26 : పొట్టిశ్రీరాములు పేరిట హైదరాబాద్‌లోనున్న తెలంగాణ తెలుగు విశ్వ విద్యాలయం పేరు మార్పును వ్యతిరేకిస్తూ ఆర్యవైశ్యులు చేపట్టిన ఆందోళనలు హోరెత్తాయి. ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు విలాస్‌గాదేవార్, సాయినాథ్ గుజ్జల్‌వార్, భైంసా పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ధర్పార్ శ్రీశైలం, గోపి గుజ్జల్‌వార్ నేతృత్వంలో గురువారం భైంసాలో సంఘ శ్రేణులు భారీ బైక్ ర్యాలీ చేపట్టారు. ప్రధాన రోడ్డుమార్గంలో నిరసన ప్రదర్శనలు చేపట్టారు. పేరు మార్పును వ్యతిరేకిస్తూ నినాదాలు చేపట్టారు. అనంతరం రెవెన్యూ డివిజన్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టి ఆర్‌డీవో కోమల్ రెడ్డికి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆర్యవైశ్య సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ రాష్ట్ర కెబినెట్ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరును సురవరం ప్రతాప్‌రెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంగా మార్పు చేయడం సబబు కాదన్నారు. సంబంధిత పేరు మార్పు ఆర్యవైశ్యుల మనోభావాలు దెబ్బతీసేలా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ఖ్యాతికి గుర్తుగానున్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరు మార్పును ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. భాషా ప్రముక్త రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఏర్పాటుకు అమరణ నిరాహార దీక్ష చేపట్టిన పొట్టి శ్రీరాములు పేరును మార్చడం భావ్యం కాదన్నారు. తెలంగాణ కేబినెట్ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం పేరును మార్చి సురవరం ప్రతాప్‌రెడ్డి పేరును ఆమోదించడం సరికాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలుగు విశ్వ విద్యాలయం పేరు మార్పు ప్రక్రియను ఉపసంహరించుకోవాలన్నారు. యథావిధిగా పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయంగానే కొనసాగించాలన్నారు. లేని పక్షంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త ఆందోళనలను తీవ్రతరం చేస్తామని వెల్లడించారు. ఇందులో సంఘ జిల్లా, భైంసా డివిజన్ ప్రతినిధులు వెంకటేష్ గుజ్జల్‌వార్, సంతోష్ గాదేవార్, శివకుమార్, శంకర్, సాయి, నవీన్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

కుబీర్, సెప్టెంబరు, 26: పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరు మార్పు నిర్ణయం ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి ఎంఆర్ఓ ఎం. సోముకు వినతి పత్రం అందజేశారు. తెలంగాణ ప్రభుత్వం పొట్టి శ్రీరాములు తెలుగు విద్యాలయం పేరును మారుస్తూ ఆమోదించడం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు.

సంక్షిప్త సమాచారం

వివాహితపై అత్యాచారం

కుభీర్, సెప్టెంబరు 26 : మండలంలోని ఓ తండాకు చెందిన 29ఏళ్ల వివాహితపై జాదవ్ సాహెబ్ రావు అనే వ్యక్తి గురువారం అత్యాచారానికి పాల్పడ్డాడు. యువతి ఇంట్లో పని చేస్తుండగా.. ఆమె ఇంటి సమీపంలో ఉండే సాహెబ్‌రావు ఎవరూ లేని సమయం చూసి ఈ అఘాయిత్యానికి తెగబడ్డాడు. బాధితురాలు స్పృహ కోల్పోవడంతో అక్కడి నుంచి పరారయ్యాడు. అనంతరం ఇంట్లోకి వచ్చిన బాధితురాలి మరదలు గమనించి కుటుంబ సభ్యులకు ఫోన్ ద్వారా సమాచారం తెలియజేసింది. సమాచారం అందుకున్న భర్త ఇంటికి వచ్చి అసలు విషయం తెలుసుకున్నాడు. ఆ తర్వాత జరిగిన ఘటనపై భర్తతో కలిసి కుభీర్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసుదర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై రవీందర్ తెలిపారు. నిందితుడు ప్రస్తుతం పరారీలో ఉన్నాడని, త్వరలోనే అతన్ని పట్టుకుంటామని తెలిపారు.

ఆర్థిక నేరాలకు పాల్పడ్డ

ఉపాధ్యాయుల సస్పెన్షన్ : డీఈవో

నిర్మల్ కల్చరల్, సెప్టెంబరు 26 : జిల్లాలో సంచలనం రేపిన యూబిట్ కాయిన్ కేసులో అరెస్ట్ అయిన ఇద్దరు ఉపాధ్యాయులను విధుల నుండి సస్పెండ్ చేసినట్టు డీఈవో రవీందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కేసులో దాసరి రమేష్, కీరం వెంకటేష్‌గౌడ్‌లను పోలీసులు అరెస్ట్ చేసినందున శాఖాపర చర్యలు తీసుకున్నట్టు పేర్కొన్నారు. ఉపాధ్యాయులు ఆర్థిక నేరాల్లో పాల్గొంటే కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు.

ధన్వంతరి


బ్లడ్‌బ్యాంక్‌లో రక్తదాన శిబిరం

నిర్మల్ కల్చరల్, సెప్టెంబరు 26 : మాజీ మున్సిపల్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి జన్మదినం సందర్భంగా గురువారం ధన్వంతరి బ్లడ్ బ్యాంక్‌లో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. నేరెళ్ల ప్రమోద్ ఆధ్వర్యంలో 50 మంది వరకు రక్తదానం చేశారు. శ్రీధర్, తోట నర్సయ్య, అల్కాస్, తదితరులు పాల్గొన్నారు.

పోస్టుల భర్తీ పారదర్శకంగా చేపట్టాలి

నిర్మల్ కల్చరల్, సెప్టెంబరు 26 : జిల్లాలోని కేజీబీవీ పాఠశాలల్లో మిగిలిపోయిన పోస్టులను పారదర్శకంగా భర్తీ చేయాలని ఎస్టీ ఉపాధ్యాయ సంఘ అధ్యక్షుడు భూక్యా రాజేష్ నాయక్, ప్రధాన కార్యదర్శి క్రాంతికుమార్ డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. కౌన్సిలింగ్‌కు హాజరైన వారికి ఉద్యోగాలు కేటాయించాలన్నారు.

పాఠశాలలో స్వచ్ఛత హీ సేవ



పరిసరాలు శుభ్రం చేస్తున్న విద్యార్థులు

నిర్మల్ కల్చరల్, సెప్టెంబరు 26 : నిర్మల్‌లోని ప్రియదర్శినిగర్ పాఠశాలలో గురువారం స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులతో స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేయించారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. సానిటరీ ఇన్స్‌పెక్టర్ దేవిదాస్, ఇంజనీర్ అజారుద్దీన్, హెల్త్ అసిస్టెంట్ రాజేంద్రప్రసాద్, శ్రీ గ్రీన్ వర్క్స్ సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి

తలమడుగు, సెప్టెంబరు 26 : గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని తహసీల్దార్ రాజమోహన్ కోరారు. గురువారం మండలంలోని ఉమ్రి ఆదివాసీ గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ పాఠశాలలో వంట శాల సక్రమంగా లేదని అపరిశుభ్రంగా ఉందన్నారు. పాఠశాలలో మెనూ పాటించడం లేదని విమర్శలు వస్తున్నాయన్నారు. పాఠశాలలో వ్యాధులు ప్రబలకుండా ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. మరుగుదొడ్లు పరి శుభ్రంగా ఉంచాలని సూచించారు. అనంతరం రిజిష్టర్ పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్టాక్ రిజిష్టర్లలో ఎప్పటికప్పుడు వివరాలు నమోదు చేయాలన్నారు. కాగా పాఠశాలలో వంట షెడ్డు శిథిలావస్థకు చేరుకుందని, హాస్టల్ వార్డెన్ తహసీల్దార్‌కు విన్నవించగా పీవో దృష్టికి తీసుకెళ్లి పరిశీలించేందుకు చర్యలు చేపడతానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్, ప్రధానోపాధ్యాయులు అరుణ, వార్డెన్ హీరామన్, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.


ఉమ్రి పాఠశాలను తనిఖీ చేస్తున్న తహసీల్దార్, ఎంపీడీవో

అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

● ఎమ్మెల్యే వెడ్మబొజ్జు పటేల్

ఉట్నూర్, సెప్టెంబరు 26: అధికారులు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మబొజ్జు పటేల్ పేర్కొన్నారు. బుధవారం ఉట్నూర్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ట్రైబల్ వెల్ఫేర్, పంచాయతీ రాజ్ శాఖ ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అభివృద్ధి పనులపై, పెండింగ్‌లో ఉన్న బిల్లుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులను ఇప్పించేలా సీఎం రేవంత్‌రెడ్డితో తాను మాట్లాడతానని పేర్కొన్నారు. అభివృద్ధి పనుల విషయంలో ఎలాంటి జాప్యం వహించవద్దన్నారు. ఈ ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరచడమే అధికారుల లక్ష్యం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ రాథోడ్ భీమ్‌రావు, డిప్యూటీ ఈఈ, ఏఈఈలతో పాటు పంచాయతీరాజ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

తలమడుగు పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు

తలమడుగు, సెప్టెంబరు 26: తలమడుగు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మోటివేషనల్ స్పీకర్ సుందిళ్ల రమేష్ విద్యార్థులకు జీవితంలో ఉన్నత స్థితికి చేరుకోవాలంటే ఏమి చేయాలని, ఎలా ఉండాలి, విద్యార్థి దశలో మనం చేయవలసిన పనులు, మన ప్రత్యేకతను ఎలా చేపట్టాలి, సమాజం మనల్ని గుర్తుంచుకునే విధంగా ఉండాలంటే ఏమి చేయాలి అనే అంశంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకట్‌రావు, ఉపాధ్యాయులు, చంద్రమ్మ, వెంకటేశ్వర్, వినోద్‌రెడ్డి, మురళీధర్, రాకేష్, రవీంద్ర కుమార్, రాజేందర్, శంకర్, శ్రీనివాస్, సంతోష్, నర్సయ్య, సుమలత, స్వప్న పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ స్ఫూర్తితో మహిళలు ముందుకు వెళ్లాలి

● ఎంఈవో వెంకట్రావు


తలమడుగులో చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఎంఈవో వెంకట్రావు, రజక సంఘం నాయకులు

తలమడుగు, సెప్టెంబరు 26 : తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ స్ఫూర్తితో మహిళల ముందుకు వెళ్లాలని, మండల విద్యాధికారి వెంకట్రావు కోరారు. గురువారం మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బహుజనుల ఆత్మ గౌరవం కోసం చాకలి ఐలమ్మ ఎంతో కృషి చేసిందన్నారు. కార్యక్రమంలో రజక సంఘం మండల అధ్యక్షులు జక్కుల ఆశన్న, మాజీ ఎంపీటీసీ చంటి, గ్రామ కమిటీ అధ్యక్షులు లింగన్న, సీపీఎం నాయకులు లింగాల చిన్నన్న, ఆదివాసీ నాయకులు అశోక్, నరేందర్, లింగన్న, భూమన్న తదితరులు పాల్గొన్నారు.

జైనథ్: మండలంలోని ఆయా గ్రామాలతో పాటు మండల కేంద్రమైన జైనథ్‌లో గురువారం వీర వనిత చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె నిలువెత్తు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆమె చేసిన పోరా టాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో జైనథ్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ అల్లూరి అశోక్‌రెడ్డి, రజక సంఘం జైనథ్ మండల అధ్యక్షులు కె. రాజు, నాయకులు రాజేందర్, సోమేశ్, సంతోష్ పాల్గొన్నారు.

మావల: సబ్బండ వర్గాల ఆత్మ గౌరవానికి, మహిళా చైతన్యానికి చాకలి ఐలమ్మ ప్రతీక అని పార్లమెంట్ నాయకురాలు ఆత్రం సుగుణక్క, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్‌రెడ్డిలు పేర్కొన్నారు. చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆసుపత్రి ఎదుట గల చాకలి ఐలమ్మ విగ్రహానికి ఆదిలాబాద్ పార్లమెంట్ నాయకురాలు ఆత్రం సుగుణక్క, బోథ్ నియోజకవర్గ ఇంచార్జి ఆడే గజేందర్‌లతో కలిసి శ్రీకాంత్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యువజన జిల్లా అధ్యక్షులు సాయి చరణ్‌గౌడ్, పట్టణ అధ్యక్షుడు గుడిపెల్లి నాగేష్, ఎస్టీ సెల్ ఛైర్మన్ ఆనంద్‌రావు పాల్గొన్నారు.

నేరడిగొండ: చాకలి ఐలమ్మ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని లెక్చరర్ల సంఘం రాష్ట్ర కార్యదర్శి జాదవ్‌బలిరాం అన్నారు. గురువారం మండలంలోని తేజాపూర్ గ్రామంలో ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

విపత్తు నిర్వహణపై అవగాహన కార్యక్రమం

జైనథ్, సెప్టెంబరు 26: జైనథ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో గురువారం విపత్తు నిర్వహణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. టీడీఆర్ఎఫ్ సంస్థ ఆధ్వర్యంలో నిపుణుల సాగర్, జిలానీలు ప్రకృతి మానవుల ద్వారా కలిగే విపత్తులను వివరించి వాటి నుంచి ఎలా కాపాడుకోవాలో తెలిపారు. దీంతో పాటు ఆకస్మికంగా ఎవరైనా హార్ట్ అటాక్‌తో కుప్పకూలితే సీపీఆర్ ఎలా చేస్తారో తెలిపి వాటిని విద్యార్థులతో ప్రయోగంతో వివరించారు. ఈ కార్యక్రమంలో జైనథ్ ప్రభుత్వ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ లుండ్యేరాము, ఉపాధ్యాయుల శ్రీధర్, తారాచంద్, అలిమొద్దిన్, సతీష్, పాటిల్ వినోద్, భోజన్నలతో పాటు ఆదర్శ పాఠశాల విద్యార్థులు టీడీఆర్ఎఫ్ సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో ఎన్‌సీసీ సెలక్షన్స్

ఉట్నూర్, సెప్టెంబరు 26: ఉట్నూర్ మండల కేంద్రంలోని కొమురంభీం ప్రాంగణంలో ఉన్న తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల (మహిళ)లో 2024-25సంవత్సరానికి గాను ఎన్‌సీసీ థర్డ్‌బ్యాచ్ క్యాడెట్స్ సెలక్షన్స్ గురువారం జరిగాయని ప్రిన్సిపాల్ హరిత తెలిపారు. దీనిలో భాగంగా 32వ బెటాలియన్‌కు చెందిన సుబేదార్ కావాల్నిత్‌సింగ్, హావల్దర్ అంజనేయులు హాజరై విద్యార్థులను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థినులకు కళాశాల ప్రిన్సిపాల్ భానోత్ హరిత, ఎన్‌సీసీ కేర్ టేకర్ నరోల్ల గంగామణి, ఎన్‌సీసీ సిబ్బంది కుర్సం, నాగప్రవని, కళాశాల యజమాన్యం అభినందనలు తెలియజేశారు.

మంత్రిని కలిసిన మండల వాసులు

భీంపూర్ , సెప్టెంబరు 26 : మండలంలోని పిప్పల్‌కోటి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం హైదరాబాద్‌లో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. పిప్పల్‌కోటి రిజర్వాయర్ ముంపు పరిహారం గురించి మంత్రికి సీనియర్ నాయకులు దాసరి రమేష్, కల్లెం శ్రీనివాస్‌రెడ్డిలు వివరించారు. అలాగే తమ గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. మంత్రిని కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు జలిగిరి మల్లేష్, నాయకులు రేణికుంట్ల శ్రీనిఆస్, మస్కురి ప్రవీణ్ కలిశారు.

పారిశుధ్యం నివారణలో జీపీ కార్మికుల పాత్ర కీలకం

● జైనథ్ పీహెచ్‌సీ డాక్టర్ నైనత

జైనథ్, సెప్టెంబరు 26: జైనథ్ మండలంలోని ఆయా గ్రామాలలో నెలకొన్న పారిశుధ్యం నివారణలో గ్రామ పంచాయతీ కార్మికుల పాత్రకీలకం అని జైనథ్ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ నైనత అన్నారు. గురువారం మండల కేంద్రమైన జైనథ్ పీహెచ్‌సీలో జీపీ కార్మికులకు పారిషుధ్యం నివారణ కార్యక్రమంపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా జైనథ్ జీపీ కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందుల మాత్రలను అందజేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్‌సూపర్‌వైజర్ డా.వేణుగోపాల స్వామి, ఏఎన్ఎంలు గంగాదేవి, గంగామని, ఆశావర్కర్‌లు స్రవంతి, లక్ష్మిలతో పాటు జైనథ్‌జీపీ కార్మికులు పాల్గన్నారు.

గ్రామ కార్యదర్శుల కార్యవర్గం ఏర్పాటు

బోథ్, సెప్టెంబరు 26: బోథ్ మండల గ్రామాల కార్యదర్శుల కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా జె.అశోక్‌కుమార్, ఉపాధ్యక్షులుగా యు.మిథున్ చక్రవర్తి, జనరల్ సెక్రటరీగా వెంకటరమణ, కోశాధికారి జితేందర్‌తో పాటు గౌరవ సలహాదారుగా పి.అంజయ్యను ఎన్నుకున్నారు. వీరితో పాటుముగ్గురు సభ్యులను ఎన్నుకోవడం జరిగింది.

బాధిత కుటుంబానికి మున్సిపల్ ఛైర్మన్ పరామర్శ

మావల, సెప్టెంబరు 26 : పట్టణంలోని రామ్‌నగర్ కాలనీకి చెందిన వేదలూరు ప్రవీణ్ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న మున్సిపల్ ఛైర్మన్ జోగు ప్రేమేందర్ గురువారం వారి నివాసానికి చేరుకుని కుటుంబసభ్యులను పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తంచేశారు. ఆయన వెంట కౌన్సిలర్స్ అశోక్, స్వామి, పందిరి భూమన్న, కొండ గణేష్, ధమ్మపాల్ తదితరులు ఉన్నారు.

నిర్మల్ జిల్లాలో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి

● ఐలమ్మ విగ్రహాలను, చిత్రపటాలను పూలమాలలతో ముంచెత్తిన అభిమానులు ● ఊరూరా ఆమె పోరాటపటిమను సాహసాలను కీర్తిస్తూ నినాదాలు ● ప్రభుత్వ కార్యాలయాల్లోనూ కార్యక్రమాలు


చాకలి ఐలమ్మకు నివాళులర్పిస్తున్న అదనపు కలెక్టర్


ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎస్పీ


చాకలి ఐలమ్మ జయంతిలో ఎమ్మెల్యే రామారావు పటేల్

నిర్మల్ కల్చరల్, సెప్టెంబరు 26 : జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో గురువారం చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకను అధికారికంగా నిర్వహించారు. అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఐలమ్మ సేవానిరతి, పోరాట పటిమను కొనియాడారు. మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్, డాక్టర్ కృష్ణంరాజు, రజక సంఘ నాయకులు భోజన్న, తదితరులు పాల్గొన్నారు.

రాబోయే తరాలకు స్ఫూర్తి చాకలి ఐలమ్మ : ఎస్పీ

చాకలి ఐలమ్మ రాబోయే తరాలకు స్ఫూర్తిగా నిలిచారని ఎస్పీ జానకి షర్మిల అన్నారు. గురువారం చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుక సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఐలమ్మ గుర్తింపు పొందిన ఉద్యమకారిణి అని పేర్కొన్నారు. ఆమె స్ఫూర్తితో సమసమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం : ఎమ్మెల్యే రామారావు పటేల్

ముథోల్, సెప్టెంబరు 26 : తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ స్ఫూర్తిదాయకమని ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ అన్నారు. చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని నియోజకవర్గ కేంద్రమైన ముథోల్‌లో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. గడీల వ్యవస్థపై గళమెత్తి భూ పోరాటానికి నాంది పలికిన ఐలమ్మ బహుజన ఆత్మ గౌరవానికి, మహిళా చైతన్యానికి ప్రతీక అని కొనియాడారు. తెలంగాణ తెగువ, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పి ఎందరికో ఆదర్శంగా నిలిచిందన్నారు. అలాగే మండలంలోని ఎడ్‌బిడ్ గ్రామంలో రజకసంఘం ఆధ్వర్యంలో ముథోల్‌లోని ప్రభుత్వ కార్యాలయాల్లో ఐలమ్మ జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షులు భీమన్న, బీజేపీ మండల అధ్యక్షుడు కోరి పోతన్న, హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు రోళ్ల రమేష్, గౌరవ అధ్యక్షుడు ధర్మపురి సుదర్శన్, మాజీ ఎంపీటీసీ దేవోజీ భూమేష్, లక్ష్మీనారాయణ, పోతన్న యాదవ్, మాజీ సర్పంచ్ అనిల్, వీడీసీ అధ్యక్షులు నారాయణ, నాయకులు నర్సాగౌడ్, రమేష్, తాటివార్ రమేష్, సతీష్ రెడ్డి, ధర్మపురి శ్రీనివాస్, రజక సంఘ సభ్యులు మహేష్, శ్యామ్, బాలు, జలన్న, రమేష్, నర్సయ్య, సైదన్న, గంగాధర్ రావుల, గ్రామస్తులు, రజక సంఘ సభ్యులు, ఎడ్‌బిడ్‌లో రావుల గంగారెడ్డి, సాయరెడ్డి, రాజారెడ్డి, దిగంబర్, రాములు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

ముజ్గి గ్రామంలో..


ముజ్గి గ్రామంలో..

నిర్మల్, సెప్టెంబరు 26 : మండలంలోని ముజ్గి గ్రామంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ నిర్మల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంగాధర్ భూమి కోసం, భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం నిజాం నిరంకుశ పాలనకు, దొరల దౌర్జన్యాలను, రజాకార్ల ఆగడాలకు వ్యతిరేకంగా ఎదిరించి నిలిచిన తెలంగాణ దీరవనిత అని మహిళా లోకానికి స్ఫూర్తి చాకలిఐలమ్మ అని అన్నారు. చాకలి ఐల మ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంగాధర్, రజక సంఘ నాయకులు చందాల శ్రీనివాస్, గున్నాల రాజేశ్వర్, కొండూరు దేవన్న, వీడీసీ అధ్యక్షులు జక్కుల ప్రభాకర్, ఎంపీటీసీ బి. సంతోష్, ఆర్మూర్ రాజేశ్వర్, జి. శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ పల్లి కొండ ముత్యం, గ్రామస్థులు, తదితరులు ఉన్నారు.

చాకలి ఐలమ్మ ధైర్య సాహసాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకం

● చైర్మన్ ఈశ్వర్, డీసీసీ శ్రీహరిరావు

నిర్మల్ కల్చరల్, సెప్టెంబరు 26 : తెలంగాణ వీరవనతి చాకలి ఐలమ్మ ధైర సాహసాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్, డీసీసీ అధ్యక్షుడు కే.శ్రీహరిరావు అన్నారు. గురువారం చాకలి ఐలమ్మ 129వ జయంతి సందర్భంగా మున్సిపల్ కార్యాలయం, మయూరి హోటల్ వద్ద గల విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సముచిత గౌరవం కల్పించిందన్నారు. కోఠి మహిళా విశ్వవిద్యాలయానికి చాకలి ఐలమ్మ పేరు పెట్టిందన్నారు. ఐలమ్మ మనవరాలు శ్వేతను మహిళా కమిషన్ సభ్యురాలిగా నియమించిందన్నారు. చాకలి ఐలమ్మ భూమి, భుక్తి కోసం, వెట్టి చాకిరి నిర్మూలనకు పోరాటం చేసిన వీర వనిత అని కొనియాడారు. ఆమెను ఆదర్శంగా తీసుకుని ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. కమిషనర్ సీవీఎన్ రాజు, రజక సంఘ నాయకులు భోజన్న, కాంగ్రెస్ నాయకుడు ఎంబడి రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

టీఎన్జీవో భవనంలో ..

నిర్మల్‌లోని టీఎన్జీవోల సంఘ భవనంలో ఐద్వా, సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం చాకలి ఐలమ్మ జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు అరుణ జ్యోతి మాట్లాడుతూ.. ఈ తరం విద్యార్థులు, యువత, మహిళలు ఐలమ్మ పోరాట స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. చాకలి ఐలమ్మను కించపరుస్తూ మాట్లాడిన బీజేపీ నాయకులు ఐలమ్మ పోరాట వారసత్వానికి క్షమాపక్షణ చెప్పాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ కార్యదర్శి సురేష్, అధ్యక్షురాలు పి. గంగామణి, ఐద్వా అధ్యక్షురాలు బి. సుజాత, బి. లలిత, ప్రసాద్, రమ, వనతి, తదితరులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న టీఎన్జీవోలు

చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా గురువారం టీఎన్జీవోల సంఘం మున్సిపల్ కార్యాలయం ఎదుట గల విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... భూమి, భుక్తి కోసం రజాకార్లతో పోరాటం చేసి వీరనారిగా నిలిచిందన్నారు. ఆమె పోరాట పటిమ నేటి సమాజానికి ఆచరణీయమన్నారు. అధ్యక్షుడు వి.ప్రభాకర్, కార్యదర్శి రవి కుమార్, జి. శ్రీనివాస్, ఆనంద్, చంద్రప్రకాష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పించిన సీపీఎం

చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా సీపీఎం ఆమె విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించింది. జిల్లా నాయకుడు డి.నూతన్‌కుమార్ మాట్లాడుతూ... ఐలమ్మ రజాకార్లను ఎదిరించి పోరాడిన వీర వనిత అన్నారు. ఆమె స్ఫూర్తితో పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు.

లక్ష్మణచాందలో..



లక్ష్మణచాంద, సెప్టెంబరు 26 : చాకలి ఐలమ్మ జయంతిని మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జానకి, ఉప తహసీల్దార్ అజీజ్, సిబ్బంది పాల్గొన్నారు.


దిలావర్‌పూర్‌లో చాకలి ఐలమ్మకు నివాళులర్పిస్తున్న నాయకులు

దిలావర్‌పూర్, సెప్టెంబరు 26 : మండల కేంద్రంలో గురువారం చాకలి ఐలమ్మ జయంతిని ఘనంగా నిర్వహించారు. రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొని ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు ఆర్గుల రమణ, నాయకులు రాజారెడ్డి, పాల్దే అనిల్, శైలేశ్వర్, కోడె నవీన్, ధని రవి, సప్పల రవి, పవన్, ముత్యం, గ్రామస్తులు పాల్గొన్నారు.


నిర్మల్‌లో ఐలమ్మ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు


భైంసాలోని మున్సిపల్ కార్యాలయంలో..

భైంసా, సెప్టెంబరు 26 : స్థానిక మున్సిపల్ కార్యాలయంలో గురువారం చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా మున్సిపల్ కమిషనర్ రాజేష్ కుమార్ నేతృత్వంలో అధికారులు, సిబ్బంది, వివిధ రాజకీయ పార్టీల నాయకులు చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రాజేష్‌కుమార్ మాట్లాడుతూ స్ఫూర్తిదాయకమైన పోరుబాటతో చాకలి ఐలమ్మ అందరికి ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు.

నర్సాపూర్(జి), సెప్టెంబరు 26 : మండల కేంద్రంతో పాటు రాంపూర్ గ్రామంలో మొట్టమొదటి సారిగా ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీలకు అతీతంగా నాయకులు వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల రజక సంఘం అధ్యక్షులు పోశెట్టి, రవి, శ్రీనివాస్, సాయేందర్, శ్రీధర్, రాజేశ్వర్, లక్ష్మణ్, పిరాజీ, రవి, రాజేశ్వర్, ముత్యం, గంగన్న, భూమన్న, రజకులు పాల్గొన్నారు.

ఖతార్‌లో 129వ చాకలి ఐలమ్మ జయంతి



ముథోల్, సెప్టెంబరు 26 : తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, బడుగు, బలహీన వర్గాల ఆత్మ గౌరవానికి, మహిళా చైతన్యానికి ప్రతీకగా నిలిచిన చాకలి ఐలమ్మ 129వ జయంతిని ఖతార్‌లో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి ముథోల్ మండల యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ గంగాధర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఐలమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

రజక సంఘం ఆధ్వర్యంలో..

మామడ, సెప్టెంబరు 26 : చాకలి ఐలమ్మ సేవలు మరువలేనివని మామడ మండల రజక సంఘం అధ్యక్షుడు ఏటీ రాజేశ్వర్ అన్నారు. గురువారం రోజున చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ... తెలంగాణ భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం ఎంతగానో పోరాటం చేసిన వీర వనిత, వీరనారి చిట్యాల చాకలి ఐలమ్మ 129వ జయంతిని మామడ మండల కేంద్రంలో జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మామడ ఎస్సై సందీప్, ఎంపీడీవో గంగాసాగర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బి. శ్రీనివాస్ రెడ్డి, టి. బాపయ్య, షరీఫ్, అశోక్, సుధాకర్, రాజేశ్వర్, రజక మండల అధ్యక్షులు ఏటీ రాజేశ్వర్, సహదేవ్, గ్రామ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

కుంటాల, సెప్టెంబరు, 26 : మండల కేంద్రం కుంటాల గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో గురువారం చాకలి ఐలమ్మ 129వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రతి ఒక్కరు ఐలమ్మ స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ రాజబాబు, కాశీరాం, గజేందర్, దత్తు, సదాశివ్, జక్కుల గజేందర్, తదితరులు ఉన్నారు.

ఉపాధ్యాయ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

జైనథ్, సెప్టెంబరు 26: జైనథ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ మెడల్ స్కూల్ (ఆదర్శ పాఠశాల)లో గంటల ప్రాతిపదికన పీజీటీ, టీజీటీ ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి అర్హుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ లుందేరాము ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాల, కళ్యాశాల విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియంలో బోధించడానికి పీజీటీ విభాగంలో ఇంగ్లీష్, ఎకనామిక్స్, కామర్స్, హింది ఉపాధ్యాయ పోస్టులు ఉన్నాయన్నారు. దీంతో పాటు టీజీటీ విభాగంలో ఇంగ్లీష్, సైన్స్ పోస్టులకు తాత్కాలిక ప్రాతిపదికన(హావర్లిబేస్డ్) పని చేయుటకు ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. పీజీటీలకు ఆయా విషయాల్లో పీజీతో పాటు బీఎడ్ అర్హత, టీజీటీలకు అయా విషయాల్లో డిగ్రీ బీఎడ్‌తో పాటు టెట్ పూర్తి చేసిన వారు అర్హులని తెలిపారు. తగిన ధృవపత్రాలతో ఈ నెల 27న శుక్రవారం జైనథ్ ఆదర్శ పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. నిపుణుల కమిటీ సమక్షంలో డెమో ద్వారా ఈ ఎంపిక ప్రక్రియ ఉంటుందని ప్రిన్సిపల్ రాము పేర్కొన్నారు.

డిగ్రీ కళాశాల భవనాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే



ముథోల్, సెప్టెంబరు 26 : నియోజకవర్గ కేంద్రమైన ముథోల్‌లో నూతనంగా ఏర్పాటు అవుతున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనాన్ని ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ గురువారం పరిశీలించారు. భవనాన్ని పూర్తిగా కళాశాల అప్పగించకపోవడంతో స్థానిక బీజేపీ నాయకులు ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీంతో ఎమ్మెల్యే భవనాన్ని పరిశీలించి పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. సంబంధిత భవనం గిరిజన గురుకుల పాఠశాలకు చెందింది కావటంతో ఈ విషయాన్ని ఐటీడీఏ పీవో దృష్టికి తీసుకెళ్లి భవనం పూర్తిగా డిగ్రీ కళాశాల అప్పగించే విధంగా వెంటనే చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈయన వెంట బీజేపీ మండల అధ్యక్షుడు కోరి పోతన్న, హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు రోళ్ల రమేష్, గౌవర అధ్యక్షుడు ధర్మపురి సుదర్శన్, వీడీసీ అధ్యక్షుడు నారాయణ, మాజీ సర్పంచ్‌లు శ్రీనివాస్, అనిల్, మాజీ ఎంపీటీసీ దేవోజీ భూమేష్, లక్ష్మీనారాయణ, నాయకులు రమేష్, నర్సాగౌడ్, తాటివార్ రమేష్, దేవోజీ భూమేష్, సతీష్ రెడ్డి, జీవన్, మోహన్ యాదవ్, సాయినాథ్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ముథోల్ ఎంఈవోగా జి. రమణారెడ్డి

ముథోల్, సెప్టెంబరు 26 : ముథోల్ మండల విద్యాధికారిగా గురువారం జి. రమణారెడ్డి ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఇదివరకు ముథోల్ ఎంఈవోగా విధులు నిర్వహించిన జి. మైసాజీ బాసర ఎంఈవోగా బదిలీ అయ్యారు. అష్ట ప్రభుత్వ ఉన్నత పాఠశాల పీజీ హెడ్ మాస్టర్ ముథోల్ ఎంఈవోగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా గురువారం ఆయా ఉపాధ్యాయ సంఘాల నాయకులు బదిలీపై వెళ్లిన ఎంఈవోను, నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎంఈవోను ఘనంగా సన్మానించారు. అలాగే ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో కూడా వీరిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు భూమన్న యాదవ్, అలాగే టీఆర్‌టీయూ, ఎస్టీయూ మండల బాధ్యులు ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సూర్యదాస్, తదితరులున్నారు.

ఎంఈవోల భర్తీ పట్ల ఎస్టీయూ హర్షం...

రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండలాల్లో ప్రతీ మండలానికి ఒక ఎంఈవోను నియమించడం హర్షించదగిన విషయమని ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు ఎస్.భూమన్న యాదవ్, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి నాంపల్లి నాగభూషణ్ అన్నారు. కుభీర్, ముథోల్, తానూర్ మండలాల్లో విజయ్ కుమార్, రమణారెడ్డి, నరేందర్‌లు ఎంఈవోలుగా పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న ఎంఈవోల నియామక ప్రక్రియ వల్ల ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల పర్యవేక్షణ బలోపేతం అవుతుందని అన్నారు.

యూనిఫైడ్ పెన్షన్ విధానాన్ని వ్యతిరేకిస్తున్నాం

● నిర్మల్ జిల్లా సీపీఎస్ ఉద్యోగుల సంఘం


పాలనాధికారికి వినతిపత్రం అందిస్తున్న నాయకులు

నిర్మల్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి) : పెన్షన్ విధానంలో మార్పు తీసుకురావడానికి కేంద్రప్రభుత్వం ఇటీవల తీసుకువచ్చిన యూనిఫైడ్ పెన్షన్ విధానాన్ని తాము వ్యతిరేకిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కృష్ణారావు స్పష్టం చేశారు. నేషనల్ మూమెంట్ ఫర్ ఓల్డ్ పెన్షన్ స్కీమ్, తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్ కలిసి దేశవ్యాప్తంగా యూనిఫైడ్ పెన్షన్ విధానాన్ని వ్యతిరేకిస్తూ అన్ని జిల్లాల్లో నేడు పెన్షన్ ఆక్రోశ్ మార్చ్ పేరుతో నిరసన కార్యక్రమాలు జరిగాయని, అందులో భాగంగానే నిర్మల్ జిల్లాలో సీపీఎస్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో పరిపాలన అధికారిని కలిసి వినతిపత్రం అందించారు. సీపీఎస్ అయినా ఎన్‌పీఎస్ అయినా యూపీఎస్ అయినా విధానం ఒకటేనని, ఇవి ఏవీ కూడా పాత పెన్షన్ విధానానికి ప్రత్యామ్నాయం కావని ఆయన పేర్కొన్నారు. ఏరోజు అయితే ఎలాంటి షరతులు లేని పెన్షన్ విధానాన్ని తీసుకువస్తారో అప్పటి వరకు తమ పోరాటం కొనసాగుతుందని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు యూనిఫైడ్ పెన్షన్ విధానాన్ని స్వీకరించకూడదని ఆయన విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన యూనిఫైడ్ పెన్షన్ విధానంతో సంబంధం లేకుండా పూర్తిగా పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. పాత పెన్షన్ ఇస్తామని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని గుర్తు చేశారు. హామీ ప్రకారంగా వీలైనంత తొందరలో సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని ఆయన కోరారు. వచ్చే ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ లోపు సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరణ చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు చక్కి శ్రీనివాస్, శ్రీనివాసురెడ్డి, సంతోష్‌సింగ్, పడిగెల రమణ, రతన్ రాజ్, వివిధ శాఖల సీపీఎస్ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఓలా ఉర్దూ మీడియం పాఠశాలకు పాఠశాలకు ఉపాధ్యాయుల కొరత


గురువారం ఓలా ఉర్దూ మీడియం పాఠశాలకు హాజరైన విద్యార్థులు

కుంటాల, సెప్టెంబరు, 26 : మండలంలోని ఓలా ఉర్దూమీడియం ప్రాథమిక పాఠశాలకు గత కొద్దిరోజుల నుంచి ఉపాధ్యాయుల కొరత ఏర్పడింది. ఈ పాఠశాలలో 62 మంది విద్యార్థులు ఉన్నారు. అయితే గతంలో ఇక్కడ పనిచేసిన ఉపాధ్యాయుడు సాజిద్ బదిలీపై వెళ్లడంతో ఉపాధ్యాయులు లేక పాఠశాల ఒకే ఒక్క వీవీతో కొనసాగుతుంది. ఇటీవల మండల విద్యాధికారి ఒక ఉపాధ్యాయురాలిని అంబకంటి పాఠశాల నుంచి సర్దుబాటు చేశారు. ఒకేఒక్క ఉపాధ్యాయురాలు ఉండటం గురువారం కల్లూర్‌లో తెలుగు బోధించే విద్యార్థులకు సమావేశం ఉండడంతో ఆమె సమావేశానికి వెళ్లడం మూలంగా పాఠశాలలో ఒక వీవీ మాత్రమే విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్నారు. గురువారం 30 మంది విద్యార్థులు పాఠశాలలో హాజరయ్యారు, ఉపాధ్యాయుల కొరత కారణంగా ఇప్పటికే చాలా మంది విద్యార్థులు టీసీ కొరకు దరఖాస్తులు చేసుకున్నట్లు తెలిసింది. అయితే ఈ పాఠశాలలో వీవీని గతంలోని ఉపాధ్యాయుడు ఏర్పాటు చేసుకున్నట్లు తెలిసింది. ఈ వీవీ గడువు ఈ నెలతోనే ముగియనుంది. దీంతో పాఠశాలలో పాఠాలు బోధించే ఉపాధ్యాయులు లేక విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనకు గురవుతున్నారు. వాస్తవానికి పాఠశాలలో ఉపాధ్యాయుని బదిలీ అయినప్పుడు మరొక ఉపాధ్యాయుడు ఇక్కడికి వచ్చే వరకు ఉపాధ్యాయుడిని రిలీవ్ చేయరు. కాని ఈ విషయమై ఎంఈవో ముత్యంను సంప్రదించగా జిల్లా విద్యాశాఖాధికారి ఆదేశాల మేరకు ఆయనను రిలీవ్ చేయడం జరిగిందని, పాఠశాలలో ఉపాధ్యాయులు లేని కారణంగా మండలంలోని అంబకంటి పాఠశాల నుంచి ఒక ఉపాధ్యాయురాలిని ఓలా ఉర్దూమీడియం పాఠశాలకు సర్దుబాటు చేయడం జరిగిందని పేర్కొంటున్నారు.

విద్యార్థి దశ ఎంతో కీలకం

● ముథోల్ ఎస్సై సాయికుమార్



మాట్లాడుతున్న ఎస్సై సాయికిరణ్

ముథోల్, సెప్టెంబరు 26 : మండల కేంద్రమైన ముథోల్‌లోని అక్షర పాఠశాలలో విద్యార్థులకు గురువారం ఎస్సై సాయి కుమార్ షీ టీం ఆధ్వర్యంలో సైబర్ నేరాల పట్ల, తదితర అంశాలపై అవగాహన కలిగి ఉండాలని, విద్యార్థి దశ ఎంతో కీలకమన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... సోషల్ మీడియాలో అనవసరమైన పోస్టులు పెట్టకుండా ఎక్కువగాఫోన్లు వాడకుండా చదువుపై శ్రద్ధ పెట్టి చదివి మంచి పేరు సంపాదించాలన్నారు. సైబర్ నేరాల పట్ల పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని ఈ విషయంపై ఏదైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని సూచించారు. అనంతరం షీ టీం బృందం రాజమణి మాట్లాడుతూ... విద్యార్థులు సమాజంలో జరుగుతున్న పరిణామాల పట్ల మహిళలు, బాలికలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అమ్మాయిలతో ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించినట్లయితే డయల్ 100కి లేదా స్థానిక పోలీసులకు ధైర్యంగా ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ విషయాలను షీ టీం గోప్యంగా ఉంచుతుందని, బాధితులపై కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యంగా చిన్న వయసులోనే విద్యార్థులు గుడ్ టచ్ బ్యాడ్ టచ్‌పై అవగాహన తప్పకుండా ఉండాలని ఎవరైనా ఆ విధంగా ప్రవర్తించినట్లయితే మీ తల్లిదండ్రుల ద్వారా ధైర్యంగా పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ సుభాష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళా కమిషన్

చైర్‌పర్సన్‌ను కలిసిన కాంగ్రెస్ నేతలు

ఆదిలాబాద్ రూరల్, సెప్టెంబర్ 26 : రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా నియమితులై తొలిసారిగా ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి విచ్చేసిన నేరెళ్ల శారదకు కాంగ్రెస్ శ్రేణులు గురువారం ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి, బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడె గజేందర్‌తో పలువురు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మహిళల హక్కుల భద్రత, సంక్షేమం తదితర అంశాలపై చర్చించారు.

పొన్నారిలో పగిలిన భగీరథ పైప్‌లైన్

తాంసి , సెప్టెంబరు 26 : మండలంలోని పొన్నారి గ్రామంలో మిషన్ భగీరథ పైప్‌లైన్ పగలడంతో ఒక్కసారిగా పెద్దశబ్దం వచ్చి నీరు వృథాగా పోయిం ది. పైప్‌లైన్ పగిలిన ప్రాంతంలో రెండు ద్విచక్ర వాహనాలు పార్కింగ్ చేయగా అందులో పడిపోయాయి. ఒక వాహనాన్ని గ్రామస్థులు వెలికి తీయగా మరో బైక్ పూర్తిగా నీటిలో మునిగి డ్యామేజ్ అయింది. మరోవైపు పక్కన ఉన్న ఆశన్న షాప్‌లో రిఫ్రి జిరేటర్‌తో పాటు కొన్ని వస్తువులు పాడై పోయాయి. భగీరథ పైప్‌లైన్ లీకేజీ కారణంగా నష్టపోయిన బాధి తులకు నష్టపరిహారం అందించాలని స్థానికులు కోరారు.

బజార్ హత్నూర్ మండలంలో భారీ వర్షం

బజార్‌హత్నూర్, సెప్టెంబర్ 26: మండలంలో గురువారం సాయంత్రం భారీవర్షం కురిసింది. దీంతో వాగులు వంకలు పొంగి పొర్లాయి. గురువారం వారసంత ఉండడంతో మండల కేంద్రానికి వచ్చిన ఆయా గ్రామాలు పల్లెవాసులు వారి గ్రామాలకు చేరుకునేందుకు ఇబ్బందులు ఎదర్కొన్నారు. కొత్తగూడా గ్రామసమీపంలో వాగు వంతె నపై నుంచి పొంగడంతో గ్రామస్థులు రాత్రి వరకు అక్కడే ఉండి వరద ఉధృతి తగ్గడంతో ఊర్లోకి చేరుకున్నారు.

బీజేపీ ప్రతిష్ఠను చూసి ఓర్వలేకపోతున్న కాంగ్రెస్

నిర్మల్ కల్చరల్, సెప్టెంబరు 26 : ప్రపంచ వ్యాప్తంగా ప్రధాని నరేంద్ర మోదీకి లభిస్తున్న ఆదరణ, బీజేపీ ప్రతిష్ఠ చూసి కాంగ్రెస్ పార్టీ ఓర్వలేక తప్పుడు ఆరోపణలు చేస్తోందని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు రాంనాథ్ అన్నారు. గురువారం పట్టణంలోని 30వ వార్డులో బీజేపీ సభ్యత్వ కార్యక్రమంలో పాల్గొన్నారు. పదేళ్ల బీజేపీ పాలనలో జరిగిన అభివృద్ధి, సాధించిన విజయాలు జీర్ణించుకోలేకపోతోందన్నారు. బీజేపీ కార్యకర్తలు పార్టీ విజయాలు తెలియజేసి సభ్యత్వ లక్ష్యాన్ని పూర్తి చేయాలని పిలుపునిచ్చారు. పట్టణ ప్రధాన కార్యదర్శి అల్లం భాస్కర్, రమేష్, అరుణ్, మురళి, తదితరులు పాల్గొన్నారు.

భారతీయ జనతా పార్టీతోనే అన్ని వర్గాలకు న్యాయం

కుంటాల, సెప్టెంబరు, 26: ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఆధ్వర్యంలో అన్ని వర్గాల వారికి న్యాయం చేకూరుతుందని ఆ పార్టీ మండల అధ్యక్షులు గుద్దేటి నర్సయ్య అన్నారు. గురువారం మండల కేంద్రం కుంటాల, అంబకంటి బూతులలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ జనతాపార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి యువత నుండి విశేషస్పందన లభిస్తుందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో అన్ని గ్రామాలలో ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మరింత పెద్ద ఎత్తున చేపడుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కళ్యాణి గజేందర్, యువ మోర్చ ఉపాధ్యక్షులు జక్కుల గజేందర్, కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి తాటి శివ, మహిళ మండల మోర్చా అధ్యక్షురాలు స్వప్న, సాయిలు, బబ్లు, శ్రీను, భాస్కర్, మాధవ్‌రావు, శ్రీను, పోతన్న, పసుల నవీన్, తదితరులు ఉన్నారు.

పోలీసుస్టేషన్‌ను తనిఖీ చేసిన సీఐ

లక్ష్మణచాంద, సెప్టెంబరు 26 : సోన్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ నవీన్ కుమార్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. పాత కేసుల వివరాలతో పాటు లోక్ అదాలత్‌లో రాజీ కుదుర్చుకున్న కేసుల వివరాలు కూడా తెలుసుకున్నారు. పోలీసు సిబ్బంది చేత సమావేశం నిర్వహించి విధులకు సంబంధించి పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సుమలత, ఏఎస్సై నారాయణ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్స్, కానిస్టేబుల్స్ ఉన్నారు.

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
గురువారం ఉష్ణోగ్రత గరిష్ఠం 32.3 ; కనిష్ఠం 25.2
ఆదిలాబాద్ జిల్లా వార్తలు
5
శుక్రవారం 27 సెప్టెంబరు 2024

పోలీసులు అప్రమత్తంగా ఉండాలి: ఎస్పీ


మాట్లాడుతున్న ఎస్పీ గౌస్ ఆలం

ఆదిలాబాద్ రూరల్, సెప్టెంబరు 26: శాంతి భద్రతల సమస్యలు తలెత్తినప్పుడు త్వరితగతిన స్పందించాలని ఎస్పీ గౌస్ ఆలం అన్నారు. ఆదిలాబాద్ పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో నిర్వహించిన నెలవారి నేర సమీక్షలో ఆయన మాట్లాడారు. సిబ్బంది ప్రతిక్షణం అప్రమత్తంగా ఉంటూ విధులను నిర్వర్తించాలన్నారు. గ్రామాలను సందర్శిస్తూ ప్రజలతో సత్సంబంధాలను మెరుగుపర్చుకోవాలని సూచించారు. పోలీసు స్టేషన్ పరిసరాలు శుభ్రంగాను, రికార్డుల నిర్వహణ పక్కాగా నిర్వహించాలన్నారు.

ముగిసిన మంచినీటి సహాయకుల శిక్షణ

ఆదిలాబాద్ రూరల్, సెప్టెంబర్ 26: ఆదిలాబాద్ మండల పరిషత్ కార్యా లయంలో మంచినీటి సహాయకుల శిక్షణ కార్యక్రమం గురువారం ముగిసింది. ఈ సందర్భంగా జడ్పీ సీఈవో జితేందర్ రెడ్డి నీటి సహాయకులకు మంచి నీటి సరఫరా గురించి వివరించారు. అనంతరం సహాయకులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఎస్ఈ సురేష్, ఎంపీడీవో నాగేశ్వర్ రెడ్డి, డిప్యూటీ ఎంటీ దేవన్న, ఏఈ ఆర్‌డబ్ల్యూ ఎస్ ఆదిత్య పాల్గొన్నారు.

• ఆదిలాబాద్ జిల్లా కేంద్రం



మున్సిపాలిటీ అభివృద్ధికి అడుగులు!

- అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీకి ప్రతిపాదనలు
- జిల్లా ఉన్నతాధికారులతో పర్యవేక్షణ కమిటీ
- మున్సిపాలిటీలో సమీప గ్రామాల విలీనానికి అవకాశం
- భవిష్యత్‌లో కార్పొరేషన్ ఏర్పాటుకు ముందస్తు ప్లాన్
- కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేసిన ప్రభుత్వం

ఆదిలాబాద్, సెప్టెంబరు26 (ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్ మున్సిపాలిటీని మరింత అభివృద్ధి చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. తెలంగాణ అర్బన్ ఏరియా యాక్ట్ 1975 ప్రకారం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (యూడీఏ) ఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలను పంపించాలని కలెక్టర్‌కు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వ ఆదేశాలతో సంబంధిత అధికారుల్లో హడావిడి మొదలయింది. పట్టణ జనాభా వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో ఆదిలాబాద్ మున్సిపాలిటీకి యూడీఏ హోదాను కల్పించేందుకు కసరత్తు మొదలు పెట్టింది. రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కేంద్రాలు, పట్టణ ప్రాంతాలను మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టిని సారిస్తోంది. ప్రస్తుతం ఆదిలాబాద్ మున్సిపాలిటిలో 49 వార్డులు ఉన్నాయి. సుమారుగా 2లక్షల వరకు జనాభా ఉన్నట్లు అధికారిక లెక్కల ప్రకారం తెలుస్తోంది. ఏటా పట్టణ జనాభా, విస్తీర్ణం శరవేగంగా పెరిగి పోతోంది. ఇప్పటికే గత ప్రభుత్వ హయాంలో అనుకుంట, రాంపూర్, బెల్లూరి, మావల గ్రామ పంచాయతీ పరిధిలోని పలు కాలనీలు 5 గ్రామాలను మున్సిపాలిటీలో విలీనం చేశారు. మళ్లీ ఐదేళ్లు గడువక ముందే యూడీఏ హోదాను కల్పించేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. దీంతో భవిష్యత్తులో మాస్టర్ ప్లాన్, వాటర్ సప్లయి, నెట్‌వర్క్, ఉపాధి అవకాశాలు, రోడ్లు మరింత మెరుగు పడే అవకాశం ఉందంటున్నారు. అలాగే ప్రణాళిక బద్ధమైన అభివృద్ధికి అవకాశం ఉంటుందని అధికారులు పేర్కొంటున్నారు.

అధికారులతో ప్రత్యేక కమిటీ..

అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఏర్పాటుకు జిల్లా ఉన్నతాధికారులతో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయనున్నారు. ఇందులో కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి, డీటీసీపీఓతో కమిటీలో సభ్యులుగా ఉంటారు. ఈ కమిటీ యూడీఏ పరిధి, సాధ్య సాధ్యాల పరిశీలన అనంతరం ప్రభుత్వానికి సమగ్రమైన నివేదికను పంపించనున్నారు. విలీన గ్రామాల పరిధిలో, సంబంధిత రూట్ మ్యాప్, విలీనమయ్యే గ్రామాల వివరాలు, 2024 నాటికి ఉన్న జనాభా, భౌగోలిక పరిస్థితులను గుర్తిస్తారు. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతంలోని గ్రామాలకు మినహాయింపు ఉంటుంది. ప్రత్యేక కమిటీ ఆధ్వర్యంలో ప్రతిపాదనలు రూపొందించి ప్రభుత్వానికి పంపించనున్నారు.

జిల్లా కేంద్రానికి 10కి.మీల పరిధి..

అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ పరిధిలోకి జిల్లా కేంద్రానికి 10కి.మీల పరిధిలో ఉన్న గ్రామాలు, మండల కేంద్రాలను విలీనం చేసే అవకాశం కల్పిస్తుంది. దీంతో ప్రస్తుతం ఉన్న మావల మండలంలోని గ్రామాలతో పాటు చాందా, బట్టిసావర్గాం, భీంసారి, లాండసాంగి, అర్లి(బి), పొన్నారి, దేవాపూర్, పొచ్చెర, బోరజ్‌చెక్‌పోస్టు తదితర చుట్టుపక్కల ఉన్న గ్రామాలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ పరిధిలోకి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. అయితే ఏజెన్సీ ప్రాంతంలోని అంకోలి, తంతోలి, పలు గ్రామాలకు మినహాయింపు ఉంటుందని తెలుస్తోంది. గ్రామాల విలీనం, జనాభా, వసతులు తదితర వివరాలను పరిశీలించి ప్రభుత్వానికి పంపించాల్సి ఉంటుంది. ఇప్పటికే అధికారులు ప్రతిపాదనల రూపకల్పనలో నిమగ్నమయ్యారు. యూడీఏ విస్తీర్ణానికి అవసరమైన మ్యాప్‌లు, మాస్టర్ ప్లాన్‌ను పరిశీలిస్తున్నారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని యూడీఏ ప్రతిపాదనలను రూపొందించాలని ప్రభుత్వం ఆదేశించింది.

పట్టణ అభివృద్ధికి ప్రత్యేక ప్లాన్..

ఆదిలాబాద్ మున్సిపాలిటీ జనాభా 2లక్షలను దాటింది. దీంతో భవిష్యత్తులో కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసేందుకు అవకాశం ఉంటుందని తెలుస్తోంది. దానికి అనుగుణంగానే ప్రభుత్వం ముందుచూపుతో అడుగులు వేస్తున్నట్లు సమాచారం. మొదట అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీని ఏర్పాటు చేసి దాని పరిధిలోనే ప్రణాళిక బద్ధంగా అభివృద్ధిని సాధించేందుకు ప్రణాళికలను సిద్ధం చేస్తోంది. 3లక్షలకు పైగా జనాభా ఉంటేనే కార్పొరేషన్ ఏర్పాటుకు అవకాశం ఉంటుంది. కానీ ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ఇది సాధ్యపడదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఎందుకంటే గతంలోనే జిల్లా కేంద్రానికి చుట్టుపక్కల ఉన్న గ్రామాలు మున్సిపాలిటీలో విలీనమయ్యేదుకు ఆసక్తి చూపలేదు. అలాగే యూడీఏలో విలీనమయ్యేందుకు గ్రామ పంచాయతీల నుంచి అభ్యంతరాలు వ్యక్తమయ్యే అవకాశం కనిపిస్తోంది. ఇలాంటి పరిస్థితులను అధిగమించి విలీన ప్రక్రియ సాఫీగా కొనసాగుతుందా లేదా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గ్రామాల విలీనంతో జనాబా సంఖ్య పెరిగితే కార్పొరేషన్ ఏర్పాటుకు అవకాశం ఉంటుందని అధికారులు చెబుతున్నారు. లేక పోతే యూడీఏ హోదాలోనే కొనసాగే పరిస్థితులు ఉంటాయి. అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీకి చైర్మన్‌తో పాటు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేస్తారు. దీని ఆధీనంలోనే పట్టణ అభివృద్ధికి ప్రత్యేక ప్లాన్‌ను రూపొందించే అవకాశం ఉంది.



ప్రభుత్వ ఆదేశాల ప్రకారమే ప్రతిపాదనలు..



:ఖమ్మర్ అహ్మద్, మున్సిపల్ కమిషనర్, (ఆదిలాబాద్)

ప్రభుత్వ ఆదేశాల ప్రకారం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీకి (యూడీఏ) అవసరమైన ప్రతిపాదనలను రూపొందించడం జరుగుతుంది. మున్సిపల్ శాఖ, పంచాయతీరాజ్, డీటీసీపీఓ అధికారుల సమన్వయంతో ముందుకెళ్తాం. విలీన గ్రామాలను గుర్తించి సాధ్య సాధ్యాలను పరిశీలిస్తాం. అందరి అభిప్రాయం మేరకే ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించడం జరుగుతుంది. ప్రణాళికబద్ధమైన పట్టణ అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపడుతోంది.

సంక్షిప్త సమాచారం

ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి


పూలమాల వేసి నివాళులర్పిస్తున్న జిల్లా కలెక్టర్

ఆదిలాబాద్ రూరల్, సెప్టెంబర్ 26 : చాకలి ఐలమ్మ 129వ జయంతిని పురస్కరించుకొని రిమ్స్ ఎదుట ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ ఉద్యమంలో వీరనారి చాకలి ఐలమ్మ ముఖ్య భూమిక పోషించారని, తెలంగాణ పోరాటాన్ని, త్యాగాన్ని భావితరాలకు అందించి ఉద్యమ స్ఫూర్తిని రగిల్చిన గొప్ప పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని కొనియాడారు. వీరనారి చాకలి ఐలమ్మ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోందని తెలిపారు.

వీరవనితను స్ఫూర్తిగా తీసుకోవాలి

● ఎమ్మెల్యే బొజ్జుపటేల్

ఉట్నూర్, సెప్టెంబరు 26 : చాకలి ఐలమ్మ స్ఫూర్తితో మహిళలు ముందుకు వెళ్లాలని ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జుపటేల్ అన్నారు. గురువారం ఉట్నూర్ మండలకేంద్రంలోని ఏర్పాటు చేసిన ఐలమ్మ జయంతి ఉత్సవాలలో పాల్గొని ముందుగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ ప్రజల ప్రాణాలను కాపాడడానికి రజాకార్లను ఎదురించిందన్నారు. రజక సంఘం నాయకులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్‌పీరెడ్డి, ఖయ్యుం, మాజీ సర్పంచ్‌లు మరసుకోల తిరుపతి, బొంత ఆశారెడ్డి, జగదీశ్‌జాదవ్‌లు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా బీజేపీ జిల్లా కార్యదర్శి కొండేరిరమేష్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు చాకలిఐలమ్మ చిత్రపటానికి నివాళుల ర్పించారు.ఈ కార్యక్రమంలో కోలిపాక రాజశేఖర్, బింగి వెంకటేశ్, సీపతి లింగాగౌడ్, రాథోడ్‌శేషరావు, శ్రీకాంత్, తస్నీరు సతీష్, రజక సంఘం నాయకులు మరికంటి నారాయణ, కాల్వరవి తదితరులు పాల్గొన్నారు.


నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బొజ్జుపటేల్

ఏజెన్సీ ప్రాంతాల్లో శాంతి కోసం ప్రయత్నం

● ఎమ్మెల్యే బొజ్జుపటేల్

ఉట్నూర్, సెప్టెంబరు 26 : ఉమ్మడి జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతంలో ఎలాంటి అలజడులు జరుగకుండా, ప్రజల మధ్య సఖ్యత ఏర్పర్చి శాంతి నెలకొనేలా ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ అన్నారు. గురువారం ఉట్నూర్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జైనూర్ ఘటన దృష్ట్యా ఏజెన్సీ ప్రాంతంలోని ప్రజల్లో భయాందోళనలు నెలకొన్నాయని, వాటిని రూపుమాపడానికి పార్టీలకు అతీతంగా ప్రతిఒక్కరూ శాంతికి సహకరించాలని అన్నారు. ఇటీవల జిల్లా ఇన్‌చార్జీ మంత్రి సీతక్క ఆధ్వర్యంలో రాయిసంఘాల ప్రతినిధులు, ఆదివాసీ నాయకులు, కుల పెద్దలతో మాట్లాడడం జరిగిందని వారి అందరి బాధ ఒకటే కనిపించిందని, కొందరు గిరిజనేతరులు ఆదివాసీ అమ్మాయిలను పెళ్లిళ్లు చేసుకుని వారి ఆస్తిని వాడుకుంటున్నారని, అదేవిధంగా కొందరు రాజకీయాలలోకి తెస్తున్నారని, కొందరు వారి పేరు పై భూములు రాస్తున్నారని ఫలితంగా గిరిజన చట్టాలను ఉపయోగించుకుంటు లబ్ది పొందాలని చూస్తున్నారని వివరించారన్నారు. ఇక్కడ రెండురోజుల పాటు జరిగిన విషయాలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లామని, ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి వారం రోజుల్లో ఆదివాసీ పెద్దలతో సమావేశం కావడానికి అంగీకరించారన్నారు. మైనార్టీలు కూడా కొందరు తప్పులు చేస్తున్నారని, వారిని కూడా మైనార్టీల ద్వారానే సముదాయించడానికి ప్రభుత్వ సలహాదారు మాజీ మంత్రి షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో మైనార్టీల సమావేశం నిర్వహించడం జరిగిందని, అన్ని విషయాలను చర్చించి, గిరిజనులకు వ్యతిరేకంగా మైనార్టీలు ఎలాంటి కార్యకలాపాలు చేయవద్దని సూచించడం జరిగిందన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో అలజడులకు చోటు ఇవ్వకుండా రాజకీయ పార్టీలు సైతం ఆజ్యం పోయకుండా శాంతి నెలకొనేలా చూడాలన్నారు. వర్షాలు తగ్గుముఖం పట్టాక గవర్నర్ ఏజెన్సీ ప్రాం తంలో పర్యటించడానికి సుముఖత వ్యక్తం చేశారన్నారు. ఉద్యమ కారులు సమస్యలపై పోరాటాలు చేస్తే ఆయా ప్రాంతాల్లోని సమస్యలు ప్రభుత్వం దృష్టికి వస్తాయన్నారు.

మహిళా ఖైదీలకు సైకాలజిస్టులతో కౌన్సెలింగ్

● రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ నేరేళ్ల శారద



మాట్లాడుతున్న మహిళా కమిషన్ చైర్మన్

ఆదిలాబాద్, సెప్టెంబరు26 (ఆంధ్రజ్యోతి) : మహిళా ఖైదీల మానసిక పరిస్థితిని మెరుగుపరిచేందుకు త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా సైకాలజిస్టులతో కౌన్సెలింగ్ తరగతులు నిర్వహిస్తామని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ నేరేళ్ల శారదా అన్నారు. గురువారం రెండురోజుల పర్యటనలో భాగంగా ఆదిలాబాద్ జిల్లాకు వచ్చిన చైర్మన్‌ను జిల్లా కలెక్టర్ రాజర్షిషా, అదనపు కలెక్టర్ శ్యామలదేవి, మహిళా కమిషన్ సభ్యురాలు ఈశ్వరిబాయి మర్యాదపూర్వకంగా కలిసి ఘన స్వాగతం పలికారు. తొలి రోజు జిల్లా కేంద్రంలోని జైలును సందర్శించి మహిళ ఖైదీలతో మాట్లాడి వారి సమస్యలు, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. జిల్లా జైలులో ఖైదీలకు అందుతున్న మెను, తీసుకుంటున్న జాగ్రత్తలు, జైలు పరిసరాల పరిశుభ్రత, భద్రత పై జైలు సూపరింటెండెంట్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జైలులో నిర్వహించిన మెడికల్ క్యాంపు కార్యాలయంలో పాల్గొని మాట్లాడారు. జైలులో ఖైదీలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న తీరును పరిశీలించారు. పలువురు మహిళా ఖైదీలకు పండ్లను పంపిణీ చేశారు. త్వరలోనే ఖైదీల మానసిక పరిస్థితిని మెరుగు పరిచే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో పోషణ్ అభియాన్‌పై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో మహిళల అభ్యున్నతి కోసమే తెలంగాణ రాష్ట్ర కమిషన్ పని చేస్తుందన్నారు. చట్టాల పై మహిళలు అవగాహన కలిగి ఉండాలని ఎస్సీ, ఎస్టీ యాక్ట్ పై అవగాహన ఉండవల్సిన అవసరం ఉందన్నారు.

జైనథ్ :తెలంగాణ రాష్ట్ర మహిళ చైర్మన్ నేరళ్ల శారదా గురువారం మండల కేంద్రమైన జైనథ్‌లో గల లక్ష్మినారాయణ స్వామి ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయంలో వేద పండితుల మంత్రోచ్చరణాల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు.

గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో ఎన్‌సీసీ సెలక్షన్స్

ఉట్నూర్, సెప్టెంబరు 26: ఉట్నూర్ మండల కేంద్రంలోని కొమురంభీం ప్రాంగణంలో ఉన్న తెలం గాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల (మహిళ)లో 2024-25సంవత్సరానికి గాను ఎన్‌సీసీ థర్డ్ బ్యాచ్ క్యాడెట్స్ సెలక్షన్స్ గురువారం జరిగాయని ప్రిన్సిపల్ హారిత తెలిపారు. దీనిలో భాగంగా 32వ బెటాలియన్‌కు చెందిన సుబేదార్ కావాల్జిత్‌సింగ్, హావల్దర్ అంజనేయులుహాజరై విద్యార్థులను ఎంపిక చేశారు.

మండల విద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించిన మానుకుమార్

ఇంద్రవెల్లి, సెప్టెంబరు 26 : ఇంద్రవెల్లి మండల విద్యాధికారి యు.నారాయణ ఇటీవల పదవీ విరమణ పొందగా ముత్నూర్ జిల్లా పరిషత్ పాఠశాల స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు ఆర్.మానుకుమార్ గురువారం మండల విద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించారు. వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు శాలువాలతో సన్మానం చేసి సత్కరించారు.

రైతులను బలోపేతం చేసేందుకే సహకార సంఘాలు

●చైర్మన్ ముడుపు దామోదర్‌రెడ్డి

తలమడుగు , సెప్టెంబరు 26 : రైతులను బలోపేతం చేసేందుకు సహకార సంఘాలు కృషిచేస్తున్నాయని చైర్మన్ దామోదర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన మా ట్లాడుతూ రైతులు ఆర్థికంగా నష్టపోకుండా సహకార సంఘాల ద్వారా ఎరువుల విక్రయాలు, రుణాల పంపిణీ, పంటల కొనుగోలు చేపడుతున్నామన్నారు. అదే విధంగా నష్టంలో ఉన్న సంఘాన్ని ఎరువుల విక్రయం ద్వారా లాభాల బాటలో నడిపిస్తున్నామన్నారు. త్వరలోనే బరంపూర్‌లో రైతులకు ఉపయోగపడే విధంగా పెట్రోల్ బంక్‌ను ప్రారంభించడం జరుగుతుందన్నారు. సుంకిడిలో నిర్వహిస్తున్న అగ్రిమార్ట్ సూపర్ మార్కెట్ నష్టాలు నడుస్తుందని, లాభాల బాటలో నడిపించేందుకు చర్యలుచేపట్టాలని డైరెక్టర్లు చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. సహకార సంఘంలో దాదాపు 5,631 మంది రైతులు ఉన్నారన్నారు. ఇటీవల ప్రభుత్వం నిర్మించిన రుణమాఫీలో అర్హులైన రైతులందరికీ రుణమాఫీ వచ్చిందని కొంత మందికి రాలేదని వారికి కూడా అచ్చే విధంగా చర్యలు చేపడతామన్నారు. అనంతరం సీఈవో శ్రీనివాస్ సంఘానికి సంబంధించిన లావాదేవీల వివరాలను సభ్యులకు వివరించారు. సమావేశంలో ఉపాధ్యక్షుడు నలపద్మాకర్‌రెడ్డి, సీఈవో శ్రీనివాస్, సెక్రటరీలు సాగర్, భీమ్‌రావు, సిబ్బంది సత్యనారాయణ, రమాకాంత్, బ్యాంకు మేనేజర్ రవి యాదవ్, తహసీల్దార్ రాజమోహన్, ఎంపీడీవో చంద్రశేఖర్, పశు వైద్యాధికారి డాక్టర్ దూద్రం రాథోడ్, సంఘం డైరెక్టర్లు రైతులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

న్యాయం చేయాలని యువతి ఫిర్యాదు

తలమడుగు , సెప్టెంబరు 26 : మండలంలోని ఓ గ్రామానికి చెందిన యువతి అదే గ్రామానికి చెందిన యువకుడు పెళ్లి చేసుకుంటానని మోసం చేశాడని బాధితురాలు తలమడుగు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఓ గ్రామానికి చెందిన యువతిని అదే గ్రామానికి చెందిన యువకుడు రెండు సంవత్సరాల నుంచి ప్రేమించి పెళ్లి చేసుకుంటానని నమ్మబలికాడు. శారీరకంగా వాడుకుని గర్భవతిని చేశాడని బాధితురాలు పోలీసులను ఆశ్రయించింది. ఆ యువతి ఆసుపత్రిలో మూగపాపకు గత మూడు రోజుల క్రితం జన్మనిచ్చినట్లు సమాచారం. ఈ విషయమై ఎస్ఐ అంజమ్మను వివరణ కోరగా బాధితురాలు ఫిర్యాదు చేశారని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

సిమెంట్ ఫ్యాక్టరీని పున:ప్రారంభించాలి

- ఎయిర్ పోర్టుస్టేషన్ ఏర్పాటు చేయాలి
- అక్టోబర్‌లో జైనూర్‌కు జాతీయ ఎస్టీ కమిషన్
- ఆదిలాబాద్ ఎంపీ నగేశ్, ఎమ్మెల్యే పాయల్ శంకర్
- కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, కుమార స్వామిలకు వినతి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 26 (ఆంధ్రజ్యోతి) : ఆదిలాబాద్ సిమెంట్ ఫ్యాక్టరీని పున: ప్రారంభించాలని, ఎయిర్ పోర్టు స్టేషన్‌ను ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రులను ఎంపీ గోడెం నగేశ్, ఎమ్మెల్యే పాయల్ శంకర్ కోరారు. గురువారం ఢిల్లీలో కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్, కేంద్ర ఉక్కు, భారీ, పరిశ్రమల శాఖ మంత్రి కుమార స్వామిలను కలిసి వినతిపత్రాలు అందజేశారు. అనంతరం ఢిల్లోని తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. ఆదిలాబాద్ సిమెంట్ ఫ్యాక్టరీతో వేలాది మందికి ఉపాధి దొరుకుతుందని, ఎయిర్ పోర్టుస్టేషన్ నిర్మాణంతో పారిశ్రామిక అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం సుముఖత వ్యక్తం చేసిందని, రాజకీ యాలు పక్కన పెట్టి రాష్ట్ర ప్రభుత్వం సహకరిం చాలని కోరారు. ఎయిర్‌పోర్టుస్టేషన్ నిర్మాణం కోసం వెయ్యి ఎకరాల భూమి కావాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కేంద్రం కోరిందని తెలిపారు. కానీ గత బీఆర్ఎస్ ప్రభుత్వం ముందుకు రాలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఆ దిశగా అడు గులు వేయాలని కోరారు. భూమి కేటాయిస్తే ఎయిర్ పోర్టుస్టేషన్‌ను ఏర్పాటు చేస్తామని రాజ్‌నాథ్‌సింగ్ హామీ ఇచ్చారని చెప్పారు. సిమెంట్ ఫ్యాక్టరీ పున:ప్రారంభం కోసం కేంద్రం కృతనిశ్చయంతో ఉందన్నారు. త్వరలోనే సమావేశం ఏర్పాటు చేస్తామని కుమార స్వామి స్పష్టం చేశారన్నారు. అలాగే. జాతీయ ఎస్టీ కమిషన్‌ను కలిశామని, జైనూర్ ఘటనను వివరించామని తెలిపారు. వచ్చే నెలలో జైనూర్‌లో పర్యటిస్తామని, దోషులపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని స్పష్టం చేశారు. ఆదివాసీలపై అక్రమ కేసులు ఎత్తివేయాలని కోరామని, కమిషన్ సానుకూలంగా స్పందించిందని తెలిపారు.


కేంద్ర మంత్రిని కలిసిన ఎంపీ నగేష్